APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,

వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో

పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు

మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో

పనిచేసిన అనుభవం వార్తలు

చక్కగా రాయగలిగే నైపుణ్యం గల

వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :70 | పేజీలు : 04 వెల రూ. 2/- | గురువారం 07-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 70 | PAGES : 04 PRICE : 2 | THURSDAY, 08 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

## కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి

గురు, శుక్రవారాల్లో రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న పలువురు కలెక్టర్లు, ఎస్పీలు అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు.

క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు.

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం

- పశ్చిమ బెంగాల్ లో బీజేపీ ఘన విజయం
- ఠాగూర్ జయంతి నాడు ప్రమాణస్వీకారం
- సీఎం పదవికి రాజీనామా చేయాలని మమతను కోరనున్న గవర్నర్

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కళ్యాణ్

- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మిగతా..2లో

## వైఎస్సార్సీపీ కీలక నేతలతో

# సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

### ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగాలో తొలగించడం జరిగింది.

- పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్
- ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి.

పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్ఈ సమావేశంలో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే...ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి. 175 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు దీనిపై మరింత అవగాహన పెంచుకోవాలి. అందుకు అవసరమైన టెక్నికల్ నాలెడ్జ్ ను మిగతా..2లో

## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఈటల
- బిల్లులు అందక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- మమత అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్య

## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి

- లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందన్న పొంగులేటి
- గతంలో వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఉండేదన్న మంత్రి
- సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వెల్లడి

హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని మిగతా..2లో

## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

### అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘోర పరాజయం

- నటుడు విజయ్ టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరణ
- స్టాలిన్ రాజీనామాను ఆమోదించి ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరిన గవర్నర్
- సొంత నియోజకవర్గం కొళత్తూరులోనూ ఓటమి పాలైన స్టాలిన్

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

### తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు

- తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
- 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
- ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
- చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా..2లో

## ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

### బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

- మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్
- మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న
- ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న మిగతా..2లో

# పర్యాటకంతో ఆదాయం

### రూ.4 కోట్లతో పెనుకొండలో రెండు ఎకో పార్కుల నిర్మాణం

- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం
- భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్ లో ఏర్పాటు
- రూ.450 కోట్లతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం

రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

### ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ

- బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత
- ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య

## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో, దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రావిడ పార్టీలకు భారీ షాక్ తగలడం తెలిసిందే. స్టాలిన్ సమర్పించిన రాజీనామా లేఖను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంగళవారం ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అనూహ్యమైన విజయం సాధించి, రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 108 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్కుకు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. మరోవైపు, అధికార డీఎంకే కేవలం 59 స్థానాలకే పరిమితమై తీవ్ర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో కొత్త రాజకీయ శకానికి నాంది పలికాయి. ఈ ఎన్నికల్లో స్టాలిన్‌కు వ్యక్తిగతంగానూ ఊహించని పరాభవం ఎదురైంది. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓట్ల శాతం పరంగా చూస్తే, టీవీకే 32 శాతానికి పైగా ఓట్లు సాధించగా, డీఎంకే 24.19 శాతం, అన్నాడీఎంకే 21.22 శాతం ఓట్లతో సరిపెట్టుకున్నాయి. ఎన్నికల ఫలితాలపై స్టాలిన్ స్పందిస్తూ, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమిని అంగీకరిస్తూనే, గెలిచిన పార్టీతో తమ కూటమికి ఓట్ల శాతంలో తేడా చాలా స్వల్పమని పేర్కొన్నారు. "డీఎంకే నేతృత్వంలోని కూటమికి ఓటు వేసిన ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా కూటమికి 1.54 కోట్లకు పైగా ఓట్లు వచ్చాయి. గెలిచిన పార్టీతో ఓట్ల తేడా కేవలం 3.52 శాతం మాత్రమే. తమిళనాడు ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నేను బలం అని భావిస్తున్నాను" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, డీఎంకే మిత్రపక్షాల నేతలు బుధవారం స్టాలిన్‌తో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. మరోవైపు, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మిత్రపక్షాల కోసం టీవీకే ప్రయత్నాలు ప్రారంభించనుంది.

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీజేపీ... ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మే 9వ తేదీన నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. ఠాగూర్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతోనే ఈ తేదీని ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈరోజే ఎన్నికల ఫలితాలకు సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అందజేయనున్నారు. రేపు సీఈసీ ఈ పత్రాలను గవర్నర్ ఆర్.ఎన్.రవికి సమర్పించనున్నారు. అనంతరం రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని రాజీనామా చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే వరకు మమతా బెనర్జీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా తన విధులను కొనసాగిస్తారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనప్పటికీ, బెంగాల్ పీఠాన్ని అధిరోహించబోయే ఆ 'కీలక నేత' ఎవరనే దానిపై బీజేపీ అధిష్ఠానం ఇంకా రహస్యాన్ని మెయింటైన్ చేస్తోంది. మరో రెండు రోజుల్లో ఈ ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉంది. సీఎం రేసులో సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో సీఎం మమతా బెనర్జీని నందిగ్రామ్ లో ఓడించిన సువేందు.. ఈసారి ఎన్నికల్లో ఆమెను భవానీపూర్ లోనూ చిత్తు చేశారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

అమరావతి: ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు (బుధవారం) శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

భారత్‌లో కార్యకలాపాల విస్తరణ

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులకు ఏమాత్రం పొంతన లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గజ్వేల్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించడంలో, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి పరిస్థితి దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు అందక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీత్కరించుకునే స్థితికి చేరుకుందని ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, తమిళనాడులో స్టాలిన్ వంటి బలమైన నేతపై ఒక సామాన్యుడు గెలిచాడంటే అక్కడి ప్రభుత్వాలపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని విశ్లేషించారు. కుటుంబ రాజకీయాలు చేస్తూ, రాష్ట్రాన్ని తమ జాగీరుగా భావించే వారికి తమిళనాడు ఫలితాలు ఒక హెచ్చరిక అని పేర్కొన్నారు. అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనుకునే వారికి ఈ ఫలితాలు కనువిప్పు కావాలని... తెలంగాణ బాగుపడాలంటే బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి



హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హనుమకొండలో జరిగిన 'మెగా రైతు మేళా'లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందని... కానీ తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేస్తూనే, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత హయాంలో 'వరి వేస్తే ఉరి' అన్న పరిస్థితులు ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎకరానికి రూ. 12 వేల ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,200 కోట్లు చెల్లించిందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతును రాజు చేసే వరకు తమ ప్రభుత్వం విశ్రమించబోదని, ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

మీరు పెంచుకోవాలి. ఎస్ఐఆర్ పేరుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగా (బెంగాల్, తమిళనాడు)లో తొలగించడం జరిగింది. మనం వైఎస్సార్సీపీ ఓటర్లు, సానుభూతిపరుల ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి, ఒకసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం ఇబ్బందికరం. వైఎస్సార్సీపీ ఓటర్లపై చంద్రబాబు, ఆయన టీమ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బీఎల్ఓలపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కావున మన తరుపున ఉండే బీఎల్ఏలు కూడా సమర్థుడై, బీఎల్వోతో సమన్వయం చేసుకోవాలి. మనం ఎస్ఐఆర్‌ను అవకాశంగా తీసుకుని మన ఓటర్లను కాపాడుకోవాలి. బీఎల్ఓలు ఇప్పటికే మ్యాపింగ్ చేశారు, కావున మనం ఏర్పాటుచేసుకున్న బీఎల్ఏలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి. ఎస్ఐఆర్ మొదలయ్యేలోగా మనం అందుకు అవసరమైన విధంగా సిద్ధంగా ఉండాలి. బీఎల్ఏలు సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్ అయి ఉండి అందరితో సమన్వయం చేసుకోవాలి, పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్ధంగా ఉంటుంది. బీఎల్ఏలకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇద్దాం. మనం నిరంతరం దీనిపై దృష్టిపెడితే సార్వత్రిక ఎన్నికలను సులువుగా గెలవచ్చు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనం విజయం సాధించవచ్చు. ఎస్ఐఆర్ పై చర్చ అనంతరం రాష్ట్రంలో రైతులకు సంబంధించి ఈ వారంలో, వచ్చేవారం ఆసుపత్రుల సందర్శన, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం వంటి కార్యక్రమాలను మనం షెడ్యూల్ చేసుకున్నాం. అందరితో సమన్వయం చేసుకుని ముందుకెళ్ళాలి. కమిటీల వెరిఫికేషన్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నడుస్తోంది, మీరు మరింత వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన సపోర్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి. మనకు సంబంధించి ప్రతి కార్యక్రమం కూడా మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలి. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. చంద్రబాబు ప్రభుత్వ దోపిడీ, ఉన్మాదం, అవినీతి, రెడ్ బుక్ పాలనపై కూడా నియోజకవర్గాల్లో మీరు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ సమావేశంలో మాట్లాడిన కన్నబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, వరికూటి అశోక్ బాబు, అబ్బయ్య చౌదరి, కొరుముట్ల శ్రీనివాసులు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లాది విష్ణు ఎస్ఐఆర్‌పై తమకు ఉన్న అవగాహన, అనుమానాలపై చర్చించి పార్టీ క్యాడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ఏ మాత్రం అజాగ్రత్త లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు. 'తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. కాగా నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐ విచారణ కోరాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూరితంగా పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు..' అని మంత్రి పొంగులేటి ఆరోపించారు. 'ఆదాయ వనరుల సమీకరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ విస్తృతంగా చర్చించింది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి 4 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం సిఫారసుల మేరకు శాస్త్రీయ విధానంలో భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీలోగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి కొత్త ధరలు, చార్జీలను ప్రకటించాలని అధికారులను ఆదేశించింది. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తి ఉంది. మార్కెట్ ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల పరిహారం ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ?జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరించనున్నాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేలోపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పీ) కింద దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించేలా వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి..' అని మంత్రి చెప్పారు. 'నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల సహకార సంస్థ (నార్మాక్)ను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఎంఓయూను ఆమోదించింది. -- యాసంగిలో పండిన ధాన్యం, మక్కలను కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావద్దని సూచించింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి జిల్లా నుంచి ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో పంట నష్టం అంచనాలను తెప్పించాలని ఆదేశించింది. 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ జల మండలికి ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సి ఉన్న నీటి బకాయిలపై వడ్డీలు, జరిమానాలు రద్దు చేయాలని నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ అజీజ్‌నగర్‌లో అధునాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు గాను 42 ఎకరాలను అప్పగించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్‌లు, టీ శాట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

మొదటి పేజి తరువాయి

మెజారిటీ లభించలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. దీంతో రాష్ట్రంలో హంగ్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే మూడు ప్రధాన మార్గాలపై దృష్టి సారించి, రాజకీయ సమీకరణాలపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది.

### మొదటి మార్గం: డీఎంకే మిత్రపక్షాలతో పొత్తు

ప్రభుత్వ ఏర్పాటుకు అత్యంత సులువైన మార్గంగా డీఎంకే కూటమిలోని చిన్న పార్టీల మద్దతును కూడగట్టడాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు 5, వామపక్షాలకు 4, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి. ఈ పార్టీల మద్దతు లభిస్తే, టీవీకే సులభంగా మెజారిటీ మార్కును దాటగలదు. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాలు, పీఎంకే వంటి పార్టీలతో టీవీకే చర్చలు ప్రారంభించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### రెండో మార్గం: మిశ్రమ కూటమి ఏర్పాటు

ఇక, రెండో ప్రత్యామ్నాయంగా డీఎంకే, ఏఐఏడీఎంకే కూటముల్లోని కొన్ని చిన్న పార్టీలను కలుపుకొని మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది. ఈ ప్రణాళిక ప్రకారం టీవీకే (108), కాంగ్రెస్ (5), పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), వీసీకే (2) పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఈ ఏర్పాటులో స్వల్ప మెజారిటీ ఉన్నప్పటికీ, మద్దతిచ్చే అన్ని పార్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించడం ద్వారా ప్రభుత్వాన్ని స్థిరంగా నడపవచ్చని టీవీకే నాయకత్వం యోచిస్తోంది.

### మూడో మార్గం: ఏఐఏడీఎంకే బాహ్య మద్దతు

రాజకీయంగా అత్యంత కీలకమైన మూడో మార్గం ప్రధాన ప్రత్యర్థి అయిన ఏఐఏడీఎంకే నుంచి బయటి మద్దతు తీసుకోవడం. ఏఐఏడీఎంకేకు 47 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీతో విస్తృత కూటమి కాకుండా కేవలం బయటి నుంచి మద్దతు తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో భాగం. దీనివల్ల సంకీర్ణ ప్రభుత్వంలోని ఇబ్బందులు లేకుండా, అంతర్గత స్థిరత్వంతో పాలన సాగించవచ్చని టీవీకే భావిస్తోంది. అయితే, సైద్ధాంతికంగా భిన్న ధ్రువాలైన ఈ రెండు పార్టీల మధ్య ఈ ఏర్పాటు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో తమిళ రాజకీయాలు ఏ దిశగా సాగుతాయో స్పష్టత రానుంది.

## నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు....

మొదటి పేజి తరువాయి

తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని, తాము ఓడిపోలేదని అన్నారు. ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇది "ప్రజాస్వామ్య హత్య" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాము ఈ ఫలితాలను చట్టబద్ధమైన ఓటమిగా అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోల్‌కతాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో బీజేపీ దాదాపు 100 స్థానాలను అక్రమంగా దొంగిలించిందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర బలగాలు పక్షపాతంగా వ్యవహరించాయని, దాదాపు 90 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగించారని విమర్శించారు. తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లోనూ ఓటమి పాలైనప్పటికీ, తాను రాజీనామా చేయబోనని మమత స్పష్టం చేశారు. తన రాజకీయ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై నిజ నిర్ధారణకు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో తన కారును అడ్డుకుని, తనపై భౌతిక దాడికి యత్నించారని ఆమె ఆరోపించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు గూండాల్లా వ్యవహరించాయని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ వంటి 'ఇండియా' కూటమి నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారని మమత వెల్లడించారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోగా, టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల రోజును బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక 'చీకటి రోజు'గా ఆమె అభివర్ణించారు.

## పర్యాటకంతో ఆదాయం

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించనున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలోని తిమ్మరుసు సమాధి వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు .ముఖ్యంగా రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సైతం అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులను చేపట్టామన్నారు. వీరన్నకొండపై రూ.450 కోట్లతో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కొండ కింద 60 ఎకరాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రవచనాలు, కృష్ణతత్వ బోధనలు చేస్తారని మంత్రి సవిత తెలిపారు. నగర వన్ యోజన ప్రాయోజిత పథకం కింద పెనుకొండ పట్టణంలో రెండు ఎకో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

## ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జనశాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 06.30 గంటల వరకూ రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీవీకే అద్భుత విజయానికి.. అధికార డీఎంకే పరాజయానికి కారణాలివే!

తమిళనాడు: తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ దేశాన్ని నివ్వెరపరిచాయి. దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాష్ట్ర రాజకీయాలను సినీ నటుడు సి. జోసెఫ్ విజయ్ సమూలంగా మార్చివేశారు. ఆయన నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ, అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)ను ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. మొదటిసారి ఎన్నికల బరిలో దిగి 100కు పైగా స్థానాలు గెలుచుకుని టీవీకే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఎన్నికల్లో అతిపెద్ద సంచలనం ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఓటమి. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓడిపోవడం డీఎంకే శ్రేణులకు కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఈ ఫలితంతో తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకేల మధ్య సాగుతున్న ద్విముఖ పోరుకు తెరపడి, ఒక కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించినట్లయింది.

### టీవీకే అద్భుత విజయానికి, డీఎంకే పరాజయానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

1. విజయ్ ఎఫెక్ట్: ఈ ఎన్నికల ఫలితాలను నిర్దేశించిన ప్రధాన శక్తి నటుడు విజయ్. 'దళపతి'గా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన, రాజకీయాల్లోకి రావడంతో యువత, తొలిసారి ఓటు వేస్తున్నవారు భారీగా ఆయన వైపు మొగ్గు చూపారు. సంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా, అవినీతి మరకలేని తాజా ప్రత్యామ్నాయంగా విజయ్ ప్రజలకు కనిపించారు. ఆయన స్టార్ పవర్, అభిమాన గణం ఓట్లుగా మారి టీవీకే విజయానికి పునాది వేసింది. 2. ప్రభుత్వ వ్యతిరేకత: డీఎంకే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. రాష్ట్రంలో శాంతిభద్రతల లోపం, ముఖ్యంగా మహిళలపై పెరుగుతున్న నేరాలు, పాలనపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి వంటి అంశాలు డీఎంకేకు ప్రతికూలంగా మారాయి. ఈ వ్యతిరేకతను డీఎంకే నాయకత్వం తక్కువగా అంచనా వేయడం కూడా ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. 3. వ్యూహాత్మక ప్రచారం: టీవీకే తన ప్రచారంలో అవినీతి నిర్మూలన, సుపరిపాలన, అభివృద్ధి వంటి స్పష్టమైన అంశాలపై దృష్టి సారించింది. సంక్లిష్టమైన సైద్ధాంతిక చర్చలకు బదులుగా, ప్రజల రోజువారీ సమస్యలను ప్రస్తావిస్తూ విజయ్ సాగించిన ప్రచారం యువతను బాగా ఆకట్టుకుంది. ఇది ఆయన పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంకులకు అతీతంగా మద్దతును కూడగట్టింది. 4. డీఎంకే వ్యూహాత్మక తప్పిదాలు: విజయ్‌ను ఒక బలమైన రాజకీయ ప్రత్యర్థిగా గుర్తించడంలో స్టాలిన్ ఆలస్యం చేశారని, ప్రచార వ్యూహాల్లో అలసత్వం ప్రదర్శించారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు, తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంపై వచ్చిన 'కుటుంబ రాజకీయాల' విమర్శలు కూడా పార్టీకి నష్టం చేశాయి. స్థానిక సమస్యల కంటే సమాఖ్యవాదం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు వంటి అంశాలపై డీఎంకే ఎక్కువగా దృష్టి పెట్టడం కూడా ప్రతికూల ప్రభావం చూపింది. మొత్తం మీద నటుడు విజయ్ అసాధారణ ప్రజాదరణ, డీఎంకే ప్రభుత్వంపై వ్యతిరేకత, వ్యూహాత్మక తప్పిదాలు కలగలిసి తమిళనాడులో ఒక చారిత్రక రాజకీయ మార్పుకు కారణమయ్యాయి. ఈ విజయంతో తమిళ రాజకీయాల్లో ఒక కొత్త శకం ప్రారంభమైందని చెప్పవచ్చు.

# క్రీడలతో యువతకు ఉత్సాహం - ఆరోగ్యానికి బాట

## :- ఘనంగా ఈ. అనసూయమ్మ స్మారక రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**హోళగుంద, మే 06 (స్ఫూర్తి పత్రిక):** హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం దివంగత ఈ. అనసూయమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ.బి.జి గోవింద్ గౌడ్ అండ్ సన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఈ. రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్ మరియు పార్టీ నాయకులు ప్రారంభించారు.యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించగా, తొలి మ్యాచ్‌కు టాస్ వేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు క్రీడల ద్వారా యువత మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ, తన తల్లి అనసూయమ్మ స్మారకార్థం మరియు తండ్రి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ. గోవింద్ గౌడ్ సహకారంతో యువ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువతకు వేదిక కల్పించడమే లక్ష్యమన్నారు.పోటీల్లో మొదటి బహుమతిగా రూ.50 వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేల నగదు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ టోర్నమెంట్ నిర్వహణలో బాగోడి శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, హెచ్. మల్లయ్య, సిద్ధార్థ్, మోయిన్, షాలి అమాన్, మహమ్మద్ గౌస్ తదితరులు నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు యువ నాయకుడు రాజేంద్ర గౌడ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, జనసేన మండల కన్వీనర్ అశోక్, తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, ఎస్ఎంసీ చైర్మన్ ద్వారకానాథ్, యువ నాయకులు ల్యాబ్ గిరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, సీనియర్ నాయకులు రామాంజిని, పంచగుండిగ వెంకటేష్, రారావి సిద్ధు, మల్లయ్య, పార్టీ నాయకులు, క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవనకొండకు నేడు జిల్లా ఎస్పీ రాక

## - మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహణ
## - ముఖ్య అతిథిగా హాజరుకానున్న కర్నూలు జిల్లా ఎస్పీ

**దేవనకొండ, మే 06 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండల కేంద్రంలో మహిళల భద్రత, నేరాల నివారణపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు దేవనకొండ పోలీసు ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.దేవనకొండ గ్రామంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా పోలీసు అధికారి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని సీఐ తెలిపారు. అలాగే పత్తికొండ ఉప పోలీసు అధికారి కూడా కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా హాజరై మహిళల భద్రతపై సూచనలు ఇవ్వనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఏర్పడిందన్నారు.మహిళలపై జరుగుతున్న నేరాలు, మోసాలు, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం పొందే విధానంపై అధికారులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మహిళల్లో ధైర్యం, అప్రమత్తత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.దేవనకొండ మండలంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 4 గంటలలోపు సొసైటీ ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నాయకులు సహకరించి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఇది జ్యూడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు-- పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా -- ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు--రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి.ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు--రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడిందిరాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు. మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు కదా! అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు కదా? రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడువు ఉన్నప్పుడే ఎవరైనా బాధ్యతగా వ్యవహరిస్తారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా రాజకీయ అవసరాలకోసం సవరించిన ఈ దేశంలో గవర్నర్లయినా, స్పీకర్లయినా వారందరికీ గడువు విధిస్తూ సవరణ చేయలేమా? ఈ గడువు అనేది లేకపోతే వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. న్యాయ వ్యవస్థకు కూడా ఇదే మాట వర్తిస్తుంది.న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. ఇందులో కొన్నింటి విషయంలో సహేతుక కారణాలు ఉండగా, చాలా సందర్భాలలో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నేరస్థులు చట్టంతో, న్యాయస్థానాలతో చెలగాటం ఆడుతున్నారు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదుగానీ ఒక్క అమాయకుడు శిక్షకు గురి కాకూడదన్న సూక్తి వినడానికి బాగానే ఉంటుంది. ఆచరణలోనే ఇది నవ్వులపాలవుతోంది. సాదాసీదా నేరస్థుల విషయంలో జాప్యం జరిగినా ఫర్వాలేదుగానీ రాజకీయాలలోకి వచ్చిన నిందితులు, నేరస్థుల విషయంలో అంతులేని జాప్యం జరిగితే సమాజం నష్టపోతుంది. కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలు కావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా? తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు ప్రజల్లో కలిగే ఆగ్రహావేశాలను చల్లార్చడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేలా చేస్తున్నారు కదా? ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులలో కూడా శీఘ్ర పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎందుకు ఏర్పాటు చేయకూడదు? ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని భావించడం వల్లనే గత ఎన్నికల్లో ఆయనను ప్రజలు పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది. విచారణ పూర్తి చేసి ఆయన నిర్దోషి అని తేల్చితే ఎవరికీ అభ్యంతరం ఉండదు కదా! పుష్కర కాలం దాటినా జగన్‌రెడ్డి ఆర్థిక నేరస్థుడో కాదో తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండటం ఏమిటి? ఆయన దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లకు కూడా అతీగతీ లేదు. ఫలితంగా జగన్ వంటి వారు చట్టంతో చెలగాటమాడుతున్నారు.ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్‌రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హైడ్రామా విషయం తర్వాత చర్చించుకుందాం! కోర్టు అనుమతితో విదేశాలకు వెళ్లిన జగన్‌రెడ్డి కోర్టుకు తెలిపిన ఫోన్ నంబర్లలో అందుబాటులో లేరని సీబీఐ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. దీనిపై ఆయనను ఈ నెల 20న కోర్టుకు హాజరు కావలసిందిగా సీబీఐ కోర్టు ఆదేశించింది. విధిలేని పరిస్థితిలో ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టులో జరిగింది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నిందితులు ఎవరైనా వారికోసం కేటాయించిన స్థానంలో న్యాయమూర్తి ఎదుట నిలబడి ఉండాలి. జగన్‌రెడ్డి మాత్రం సాక్షులకు కేటాయించిన చోట కూర్చున్నారు. కేసు విచారణకు వచ్చినప్పుడు విదేశీ పర్యటన నుంచి మీరు ఎప్పుడు తిరిగి వచ్చారు? అని న్యాయమూర్తి ప్రశ్నించగా, 20వ తేదీన అని జగన్ చెప్పారు. దీంతో పక్కన ఉన్న న్యాయవాది కల్పించుకొని అక్టోబరు 20వ తేదీన అని న్యాయమూర్తికి తెలిపారు. తర్వాత మీరు చెప్పుకొనేందుకు ఏమైనా ఉందా? అని న్యాయమూర్తి ప్రశ్నించగా, ఏమీ లేదని జగన్‌రెడ్డి చెప్పారు. అంతే, విచారణ పూర్తయిపోయింది. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆ తర్వాత అదే కోర్టు హాలులో ఉన్న కొంతమంది న్యాయవాదులు జగన్‌రెడ్డితో సెల్ఫీలు దిగారు. ఇది కోర్టు నియమాలకు విరుద్ధం. కోర్టు హాలులో ఫోన్ల వినియోగం నిషిద్ధం. నిందితులు, సాక్షులు నిశ్శబ్దంగా ఉండాలి.

# రాయలసీమకు నీళ్లు అడ్డుకున్నారా..?

### – ఎత్తిపోతల పథకం నిలిపివేతపై వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆగ్రహం

**ఆలూరు, మే 06 (స్ఫూర్తి పత్రిక):** రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేతపై వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించిన సదస్సులో ఆ పార్టీ విద్యార్థి నాయకులు ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పు బట్టారు. సదస్సులో మాట్లాడిన నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమ జిల్లాలకు శాశ్వతంగా కరవు సమస్య నివారణ లక్ష్యంగా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి దాదాపు 80 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగిలిన పనులను ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారని ఆరోపించారు.రాయలసీమ ప్రజల నీటి హక్కులు, ప్రాంత ఆత్మగౌరవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టారని విమర్శించారు. సాగు, తాగునీటి అవసరాలకు కీలకమైన పథకాన్ని నిలిపివేయడం వల్ల రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే ఎత్తిపోతల పథకం పనులను పునఃప్రారంభించి రాయలసీమ రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆలూరు తాలూకా అధ్యక్షుడు డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం చెల్లించకుండానే పనులా..?

### పవర్ గ్రిడ్ నిర్మాణాన్ని అడ్డుకున్న మనేకుర్తి రైతులు

**ఆలూరు, మే 06 (స్ఫూర్తి పత్రిక):** ఆలూరు మండలంలోని మనేకుర్తి గ్రామంలో చేపడుతున్న పవర్ గ్రిడ్ నిర్మాణ పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. గ్రామ పరిధిలో సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూముల్లో పనులు కొనసాగుతుండగా, పరిహారం పూర్తిగా అందకముందే పనులు ప్రారంభించారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలోని సారవంతమైన పంట భూములను అధికారుల సూచనల మేరకు అప్పగించినప్పటికీ, నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు పూర్తి పరిహారం అందలేదని రైతులు ఆరోపించారు. ముందుగా ఇచ్చిన హామీల ప్రకారం చెల్లింపులు జరగకుండా పనులు చేపట్టడం సరైంది కాదంటూ వారు పొలాల్లోకి వెళ్లి నిరసన తెలిపారు.రైతుల ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ప్రతినిధి శ్రీనివాసమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. తమతో చేసుకున్న ఒప్పందం ప్రకారం పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే పనులు కొనసాగించాలని రైతులు స్పష్టం చేసినట్లు తెలిసింది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అధికారులు పనులను తాత్కాలికంగా నిలిపివేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని రైతులు కోరారు.ఈ ఆందోళనలో చిన్న ఆంజనేయ, ప్రకాష్, నాగరాజు, వీరేష్, లక్ష్మీకాంత్, విజయ్, ఆగులూరి దేవేంద్ర తదితర రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపు

### ఘనంగా జిల్లా నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

**హోళగుంద, మే 6 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ ఆది కృష్ణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సూచనల మేరకు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్ సుబాన్, మండల కన్వీనర్ తిప్పయ్య, నాయకులు వలి బాషా, బషీర్, సలీం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం లక్ష్యంగా కార్యకర్తలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా నూతన కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణకు ఈ కార్యాలయం కీలక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.నూతన కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని నాయకులు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాల సమన్వయానికి, కార్యకర్తల సమావేశాలకు ఈ భవనం ప్రధాన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవనకొండ మండలంలో నేడు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి పర్యటన.

### – పి.కొటకొండలో వివాహ వేడుకలో పాల్గొననున్న ఆలూరు ఎమ్మెల్యే

**దేవనకొండ, మే 06 (స్ఫూర్తి పత్రిక):** ఆలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి గురువారం దేవనకొండ మండలంలో పర్యటించను న్నారు. మండలంలోని పి.కొటకొండ గ్రామంలో నిర్వహించనున్న వివాహ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.రేపు ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి పి.కొటకొండ గ్రామానికి చేరుకుని వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించనున్నారు. ఎమ్మెల్యే రాక నేపథ్యంలో మండలంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామస్థులు, అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా దేవనకొండ వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కిట్టు రామకృష్ణ మాట్లాడుతూ, మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే పర్యటనతో మండల రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుండగా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్
## ఇకపై 3 నుంచి 4 రోజుల్లో క్లయిమ్ సెటిల్‌మెంట్..

పీఎఫ్ అనేది ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఉద్యోగం చేసే సమయంలో నెలవారీ కొంత మొత్తాన్ని దీనిలో జమచేస్తారు. ఉద్యోగ విరమణ అనంతరం పెద్ద మొత్తంలో ఆ ఉద్యోగికి అందజేస్తారు.మరి ఆ ఉద్యోగి కి రిటైర్మెంట్ కు ముందు అనుకోని ఖర్చులు వస్తే పరిస్థితి ఏమిటి, అతడి అవసరం ఎలా తీరుతుంది. దీని కోసమే అత్యవసర సమయంలో పీఎఫ్ నుంచి డబ్బులను విత్ డ్రా చేసుకునే వీలుంది. దాని ప్రకారం ఉద్యోగి తన డబ్బులను విత్ డ్రా చేసుకుని, అత్యవసర ఖర్చులకు వాడుకోవచ్చు.త్వరగా సెటిల్ మెంట్..ఉద్యోగి తన అవసరాలకు అనుగుణంగా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయి.ముందుగా కారణాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలి. దీనినే క్లయిమ్ చేయడం అంటారు. ఆ దరఖాస్తును పరిశీలించి, నిబంధనల మేరకు డబ్బులను అతడి బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. ఇదంతా జరగడానికి కొంత సమయం (సుమారు 15 రోజుల నుంచి నెల) పడుతుంది. దానిని ఇప్పుడు వేగవంతం చేసేందుకు ఈపీఎఫ్ ఓ చర్యలు తీసుకుంది. కేవలం మూడు, నాలుగు రోజుల్లోనే సెటిల్ చేయనుంది. దీనిలో భాగంగా ఆటో సెటిల్ మెంట్ అనే విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది.మార్పులు ఇవే..వైద్యం ఖర్చుల కోసం చేసుకున్న క్లయిమ్ (రూల్ 68జె) లపై ఈపీఎఫ్ ఓ కొన్ని మార్పులు చేసింది. ఆ పరిమితిని రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచింది. విద్య, వివాహం (రూల్ 68కే), ఇళ్ల నిర్మాణానికి (రూల్ 68బి) సంబంధించి కూడా రూ.లక్ష పొందే అవకాశం కల్పించింది. ఆటో సెటిల్ మెంట్

విధానంలో వీటిని వేగంగా పొందే అవకాశం ఉంది.ఆటో సెటిల్ మెంట్..ఖాతాల క్లయిమ్ సెటిల్ మెంట్ లను వేగవంతంగా చేసి, వారి అవసరానికి ఉపయోగపడేలా వేగవంతంగా డబ్బులు ఇవ్వడానికి ఈపీఎఫ్ వో తీసుకువచ్చిన విధానమే ఆటో సెటిల్ మెంట్. మనిషి ప్రమేయం లేకుండా ఆటోమేటిక్ గా క్లయిమ్ పరిష్కారమవుతుంది. వైద్యం, ఉన్నత విద్య, వివాహం, ఇల్లు కొనుగోలు కోసం ఉపయోగించుకోవచ్చు.పీఎఫ్ నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. చందాదారుడు వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యుల వైద్యం కోసం నగదును ఉపసంహరించుకోవచ్చు. నెల, అంతకంటే ఎక్కువ రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా, శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నా విత్ డ్రా చేసుకోవచ్చు. టీబీ, పక్షవాతం, క్యాన్సర్, గుండె సంబంధిత చికిత్స కోసం ఉపయోగించుకునే అవకాశం ఉంది. అన్ని పత్రాలు అప్ లోడ్ చేసి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఆ ఉద్యోగి ఆరు నెలల బేసిక్ ప్లస్ డీఏ లేదా జమ చేసిన సొమ్ములో ఉద్యోగి వాటా (వడ్డీతో సహా).. రెండింటిలో ఏది తక్కువైతే అంత వరకూ డబ్బులు అందజేస్తారు. దీని కోసం డాక్టర్ సంతకం చేసిన సర్టిఫికెట్ తప్పనిసరిగా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.ఉద్యోగి తన, లేదా కుటుంబ సభ్యుల పెళ్లి, పిల్లల చదువు తదితర అవసరాల కోసం పీఎఫ్ ఖాతాను సొమ్మును తీసుకునే వీలుంది. చందదారుడిగా చేరి ఏడేళ్ల పూర్తయిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. అది కూడా మూడు సార్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. బ్యాలెన్స్ లో కనీసం 50 శాతం తీసుకోవచ్చు. వివాహం కోసం అయితే డిక్లరేషన్ అందజేయాలి. చదువు కోసం అయితే సంబంధిత సర్టిఫికెట్ ఇవ్వాలి.ఇల్లు లేదా స్థలం కొనుగోలు, ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం కూడా డబ్బులను విత్ డ్రా చేసుకోవచ్చు. చందదారులు చేరి ఐదేళ్లు పూర్తయిన వారికి కేవలం రెండు సార్ల మాత్రమే ఈ విధానంలో అవకాశం ఉంటుంది.వేగంగా సెటిల్ మెంట్..ఇలాంటి క్లయిమ్ ల సెటిల్ మెంట్ అత్యంగా వేగంగా జరగనుంది. ఆటో సెటిల్ మెంట్ విధానంలో చాలా సులభంగా ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ విధానంలో మానవ ప్రమేయం ఉండదు. కేవైసీ, బ్యాంక్ లింక్ అన్ని సక్రమంగా ఉంటే కేవలం 3 నుంచి 4 రోజుల్లో డబ్బులు అందుతాయి.

# వణికిస్తున్న బ్లడ్ స్కాండల్ రిపోర్ట్! 30 వేల మందికి ఎయిడ్స్! పూర్తి వివరాలివే!

రక్తం మనిషికి ప్రాణదానం చేస్తుంది. అందుకే సెలబ్రిటీలు మొదలు.. సామాజిక, సేవా, స్వచ్ఛంద సంస్థలు రక్తదాన ప్రాముఖ్యతను వివరిస్తుంటాయి. అయితే రక్తదానం మనిషికి ప్రాణాలు పోయడం ఎంత నిజమో..ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నిండు ప్రాణాలు బలి తీసుకుంటుంది అన్నది కూడా అంతే వాస్తవం. ప్రతి ఏటా కలుషిత రక్తం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు, మరణాలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రపంచ చరిత్రలోనే అత్యధిక మందిని బలితీసుకున్న బ్లడ్ స్కాండల్.. రక్త కుంభకోణం 40 ఏళ్ల క్రితం యూకేలో వెలుగు చూసింది.తాజాగా బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్.. ఈ దారుణానికి సంబంధించిన పూర్తి నివేదికను వెల్లడించడమే కాక.. బాధితుల కుటుంబాలకు క్షమాపణలు తెలియాజేశారు దాంతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా ఈ ఉదంతం చర్చనీయాంశం అవుతోంది. అసలేంటి బ్లడ్ స్కాండల్.. ఇది ఎలా జరిగింది.. ఎందరు చనిపోయారు.. ఈ దారుణంలో బాధితులెందరూ వంటి పూర్తి వివరాలు మీకోసం..30 వేల మందికి ఎయిడ్స్.. 3 వేల మరణాలు..సుమారు 40 ఏళ్ల క్రితం లండన్‌లో ఈ రక్త కుంభకోణం వెలుగు చూసింది. ఈ కలుషిత రక్తం కారణంగా వేల మంది హెచ్ఐవీ, హెపటైటిస్ బాధితులుగా మారారు. ఇన్నాళ్ల తర్వాత ఈ ఘటనకు సంబంధించిన తుది నివేదక వచ్చింది. యూకే చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘటనగా చరిత్రలో నిలిచిన ఈ ఉదంతంపై రిషి సునాక్ ప్రభుత్వం సోమవారం పూర్తి వివరాలు బయటపెట్టింది. నివేదికలో తెలిపిన దాని ప్రకారం.. ఈ కలుషిత రక్తం కారణంగా 30 వేల మంది హెచ్ఐవీ, హెపటైటస్ బారిన పడగా.. సుమారు 3 వేల మంది వరకు మృత్యువాత పడ్డారు.చికిత్స కోసం కలుషిత రక్తం..1970 దశకంలో బ్రిటన్ ప్రభుత్వం.. హీమోఫిలియా వ్యాధిగ్రస్తులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రుల కోసం ప్లాస్మా చికిత్సను అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో ఫ్యాక్టర్ %ఎ×××% పేరుతో ల్యాబ్‌లో తయారైన కృత్రిమ రక్తాన్ని వినియోగించారు. దీన్ని బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్.. అమెరికా నుంచి దిగుమతి చేసుకుంది. చికిత్సలో భాగంగా వేలాది మంది బాధితులకు ఈ రక్తాన్ని వినియోగించారు. అయితే 1970-90ల మధ్య ప్లాస్మా చికిత్స తీసుకున్న చాలా మందిలో.. సైడ్ ఎఫెక్ట్స్ కనిపించడం మొదలైంది. ముందుగా లివర్ ఇనఫెక్షన్‌కు గురై.. అది కాస్త క్రమంగా హెచ్ఐవీ, హెపటైటిస్-సీ వంటి ప్రాణాంత వ్యాధులకు దారి తీసినట్టు నిర్ధారించారు.ఈ బాధితుల సంఖ్య 30 వేలకు పైగా ఉండగా.. వీరిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఇక ఇలా ఇన్‌ఫెక్షన్‌కు గురైన వారిలో సుమారు 3 వేల మంది చనిపోయినట్లు.. నివేదికల్లో వెల్లడయ్యింది. ఇక కొన్ని సందర్భాల్లో హీమోఫీలియాతో బాధపడుతున్న పిల్లలను పరిశోధన వస్తువులుగా భావించారని.. తర్వాత కాలంలో వీరిలో చాలా మందికి హెచ్ఐవీ, హెపటైటిస్ సోకి చనిపోయారని నివేదిక స్పష్టం చేసింది. ఇక ఈ చికిత్స కోసం.. ఖైదీలు, డ్రగ్స్ బానిసల వంటి ప్రమాదకర దాతల నుంచి స్వీకరించిన రక్తం నుంచి సేకరించిన ప్లాస్మాను వినియోగించినట్లు తెలిసింది.ఎంత నష్టపరిహారం అయినా చెల్లిస్తాం: రిషి సునాక్ఇలా స్వీకరించిన కలుషిత రక్తాన్ని.. ప్రసవం, సర్జరీలు, ప్రమాదాల బారినపడిన రోగుల చికిత్సలో వినియోగించారని.. ఫలితంగా వేల మంది ఎయిడ్స్, హెపటైటిస్ బారిన పడినట్లు తేలింది. ఆ తర్వాత కాలంలో ఈ దారుణం వెలుగు చూడటంతో.. యూకే ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయిలో విచారించేందుకు ఓ కమిటీని నియమించింది. ఇక తాజాగా న్యాయమూర్తి బ్రియాన్ లాంగ్‌స్టాప్ నేతృత్వంలోని కమిటీ.. 2500 పేజీల నివేదికను సమర్పించింది. అయితే ఇది పూర్తి స్థాయి నివేదిక కాదని.. లాంగ్‌స్టాఫ్ తెలిపారు. ఇక 1980 ప్రాంతంలో రక్తం ద్వారా ఎయిడ్స్ సంక్రమించవచ్చని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అయినా సరే.. ప్రభుత్వాలు, ఆరోగ్య నిపుణులు ఈ కలుషిత రక్తం కుంభకోణాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఎయిడ్స్ వ్యాప్తి ప్రమాదాలను నివారించడంలో వారు విఫలం అయ్యారు.ఇక తాజాగా అందిన నివేదికపై రిషి సునాక్ మాట్లాడుతూ.. "బ్లడ్ స్కాండల్‌లో వేలాది మంది బాధితులుగా మారిన దశాబ్దాల నాటి ఈ ఘటనను ఇన్నాళ్లు దాచి పెట్టినందుకు క్షమాపణలు కోరుతున్నాను. ఈ భయంకరమైన అన్యాయానికి నేను మనస్ఫూర్తిగా, నిర్ద్వంద్వంగా క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. బాధిత కుటుంబాలకు ఎంత నష్టపరిహారం అయిన చెల్లించేందుకు మేం సిద్ధం" అన్నారు.

# చైనా ఆక్రమిస్తే.. కిల్ స్విచ్ ఆన్
## అవుతుంది సెమీకండెక్టర్ తయారీ సంస్థల ప్లాన్..!

ఇంటర్నెట్‌డెస్క్: తైవాన్‌ను బలప్రయోగం ద్వారా దక్కించుకొని.. చిప్ పరిశ్రమను ఏలాలన్న చైనా (%జ్పఖఅఖు%) కలను భగ్నం చేసేందుకు టెక్ కంపెనీలు ప్లాన్ చేశాయి.ఒకవేళ బీజింగ్ తన సైనిక బలంతో దురాక్రమణ చేస్తే.. ప్రపంచంలోనే అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు డిజేబులైపోయేలా ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వంలోని ఇద్దరు అధికారులు చెప్పినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది.కొన్నాళ్ల క్రితం అమెరికా ప్రభుత్వం డచ్, తైవాన్ టెక్ సంస్థలతో సమావేశమైంది. ఒకవేళ తైవాన్‌పై చైనా ఆక్రమణ చేపడితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి డచ్‌కు చెందిన ఏఎస్ఎంఎల్ అధికారులు సమాధానమిస్తూ.. మా ప్రభుత్వం ఎప్పుడైతే ఈ ముప్పుపై మమ్మల్ని సంప్రదిస్తుందో.. తక్షణమే ఆ యంత్రాలను రిమోట్ విధానంలో డిజేబుల్ చేసేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే నెదర్లాండ్స్ ప్రభుత్వం ఈ దిశగా కొంత కసరత్తు కూడా చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడేందుకు ఏఎస్ఎంఎల్, టీఎస్ఎంసీ, డచ్ వాణిజ్య మంత్రిత్వశాఖ, శ్వేతసౌధం ప్రతినిధి ఇష్టపడలేదు.ప్రపంచంలో చిప్‌ల తయారీకి వాడే ఏఎస్ఎంఎల్‌కు చెందిన ఎక్స్‌ట్రీమ్ అల్ట్రావైలెట్ మిషిన్లను ఈయూవీలుగా పేర్కొంటారు. దాదాపు 200 మిలియన్ డాలర్ల ఖరీదుతో.. ఒక బస్సు సైజులో ఉండే ఈ యంత్రాలకు తరచూ సర్వీసింగ్‌లు, అప్‌డేట్లు తయారీ కంపెనీ నుంచి వెళుతుండాలి. ఇలాంటి సందర్భాల్లో కంపెనీ దానిని రిమోట్ స్విచ్ సాయంతో నిలిపివేసే అవకాశం ఉంది.ఇప్పటికే అమెరికా కోరిక మేరకు చైనాకు అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు ఇవ్వకూడదని ఏఎస్ఎంఎల్ నిర్ణయించింది. వాషింగ్టన్ ఒత్తిడి మేరకు డచ్ ప్రభుత్వం ఈ ఏడాదే నిర్ణయం తీసుకొంది. దీంతోపాటు ఇప్పటికే స్వీకరించిన ఆర్డర్లలో కూడా కోత విధించింది. ఈ నిర్ణయంతో దాదాపు 15 శాతం విక్రయాలు తగ్గే అవకాశం ఉందని ఆ కంపెనీ అంచనా వేసుకొంది.ఏఎస్ఎంఎల్ యంత్రాలకు తరచూ స్పేర్‌పార్టులు మారుస్తూ, మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన దుస్తులు, పరికరాలు వినియోగించాలి. ఇవి కూడా హాలెండ్ నుంచే రావాల్సి ఉంటుంది. చైనా ఆక్రమణ వేళ ఇటువంటి సేవలు కూడా నిలిచిపోయే అవకాశం ఉంది.మరోవైపు చైనా గతేడాది అమెరికాకు భారీగానే షాకిచ్చింది. యాపిల్ ఫోన్లలో వినియోగించే అత్యాధునిక చిప్స్‌ను పాత మోడల్ ఏఎస్ఎంఎల్ యంత్రాలు, అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న కొన్ని టూల్స్ వాడి తయారుచేసింది. ఇక హువావే నేతృత్వంలో ఆ దేశం చిప్స్ తయారీలో స్వయంసమృద్ధి సాధించడంపై దృష్టిపెట్టింది. ఈ దిశగా

ముందడుగు కూడా వేసింది.గతేడాది సెప్టెంబర్‌లో టీఎస్ఎంసీ అధిపతి మార్క్ ల్యూ మాట్లాడుతూ కంపెనీ చిప్ మేకింగ్ యంత్రాలు పనిచేయకుండా చేసేందుకు ఒక మార్గాన్ని సిద్ధం చేశామన్నారు. టీఎస్ఎంసీని ఎవరూ బలవంతంగా నియంత్రించలేరని వ్యాఖ్యానించడం అమెరికా ప్లాన్‌కు అద్దం పడుతోంది.గతేడాది చైనాకు చిప్ తయారీ యంత్రాల ఎగుమతి ఆపేస్తున్నట్లు డచ్ ప్రకటించింది. జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఆ ప్రభుత్వం వెల్లడించింది. వీటిల్లో అత్యంత కీలకమైన ఏఎస్ఎంఎల్ సంస్థ అభివృద్ధి చేసిన చిప్ టెక్నాలజీ కూడా ఉంది. ప్రపంచ చిప్స్ తయారీ విభాగంలో ఏఎస్ఎంఎల్ ముఖ్యమైన సంస్థ. దీంతో ఫోన్ల నుంచి ఆయుధాల వరకు ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీలో ముఖ్యమైన దశలపై దీని ప్రభావం తీవ్రంగాఉంది.

# అసలు రేవ్ పార్టీ అంటే ఏంటి.. రేవ్ పార్టీలో ఏం చేస్తారు..

గత రెండు రోజులుగా రేవ్ పార్టీ(గురించి అటు మెయిన్ మీడియా, ఇటు సోషల్ మీడియాలో వార్తల గలగలలు వినిపిస్తూనే ఉన్నాయి. ఒక్క నగరాలే అని కాదు పట్టణాల్లో కూడా ఈ కల్చర్ విస్తరించింది.అసలు ఈ రేవ్ పార్టీ అంటే ఏంటి? రేవ్‌పార్టీలో ఏమేమి ఉంటాయి.. ఇందులో ఏం చేస్తారు? ఎందుకు పోలీసులు పట్టుకుంటారు? ఇలాంటి విషయాలపై నెటిజన్లకు ఆసక్తి నెలకొంది. అయితే రేవ్ పార్టీ కల్చర్ 1950ల్లో ఇంగ్లండ్‌లోప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. అయితే మొదట్లో ఈ పార్టీల్లో మ్యూజిక్, డ్యాన్స్, మద్యం తాగుతూ ఎంజాయ్ చేసేవారు. లండన్‌లో ఇటువంటి ఉద్వేగభరితమైన పార్టీలను 'రేవ్ పార్టీలు' అని పిలుస్తారు. ఆ తర్వాత ఈ పార్టీ కల్చర్ ఖండాంతరాలు విస్తరిస్తూ రూపాంతరం చెందింది. ఏదైనా క్లోజుడ్ ప్రదేశంలో, పెద్ద హాల్‌లో చెవులు పగిలిపోయే మ్యాజిక్ పెట్టుకుని మంద్యం సేవిస్తూ పార్టీ చేసుకునే వారు. డ్యాన్స్ పార్టీ(%ఖుఅవి%) కాస్తా రేవ్ పార్టీగా మారి పోయింది. మన దేశంలో మాదక ద్రవ్యాల నిరోధక(ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం గంజాయికి కొకైన్ ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ మొదలైన మత్తుపదార్థాలు , మాదకద్రవ్యాల వాడకం నిషేధం.మన దేశంలో గోవా నుంచి ప్రారంభమైంది. ముంబై, పుణె, బెంగళూరు, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సిఆర్ నగరాల్లో ఈ పార్టీ కల్చర్ వచ్చింది. ఈ సంస్కృతి హైదరాబాద్ నగరంలో కూడా విస్తరించింది. గత కొన్ని సంవత్సరాలుగా హిమాచల్ లోని కులు లోయ, బెంగుళూరు, పూణే, ముంబై వంటి అనేక నగరాలు వీటికి హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి. ఎలక్ట్రానిక్ డ్యాన్స్ మ్యూజిక్ ఈవెంట్స్ అని కూడా పిలిచే రేవ్ పార్టీలు పలు రకాలుగా ఉంటాయి. సాధారణంగా రేవ్ పార్టీలు చాలా ఖరీదుతో కూడుకున్నవి. ఈ పార్టీల్లో గోప్యత కూడా ముఖ్యమైనదిగా భావిస్తారు. అందుకే పెద్ద తలకాయలు, సెలబ్రిటీలు, సినీతారలు ఎంజాయ్‌మెంట్ కోసం ఇక్కడికి వస్తుంటారు. డ్యాన్స్, ఫన్, ఫుడ్, మద్యంతోపాటు, డ్రగ్స్‌కూడా లభ్యమవుతాయి. ఫుడ్, ఆల్కహాల్, సిగరెట్లు కాకుండా, కొకైన్, హషిష్, చరాస్, ఎల్ఎస్‌డి, మెఫెడ్రోన్ తదితర డ్రగ్స్ కూడా దొరుకుతాయని చెప్తారు. కొన్ని రేవ్ పార్టీలలో లైంగిక కార్యకలాపాల కోసం ప్రత్యేక గదులు కూడా ఉంటాయట అందుకే సెక్యూరిటీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకుంటారని చెప్తారు.క్రమక్రమంగా ఈ రేవ్ పార్టీ కల్చర్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వేదికైంది. మద్యంతో పాటు అమ్మాయిల న్యూడ్ డ్యాన్స్ చేయించడం, యాంఫేటమిన్, ఎల్ఎస్‌డీ, కెటామైన్, మెథాంఫేటమిన్ , కొకైన్ , గంజాయి లాంటి మాదకద్రవ్యాల వాడకం స్టార్ట్ చేశారు. ఇలాంటి చట్టవ్యతిరేక రేవ్ పార్టీలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ పార్టీలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకుని, నిర్వాహకులను అరెస్ట్ చేస్తారు. ఇవి చట్టవ్యతిరేక పార్టీలు అని తెలిసినా ఈ పార్టీలో సెలెబ్రిటీలు పాల్గొనడం గమనార్హం

# రోజంతా ఒడిదుడుకుల్లోనే..
## స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్!

అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, ఎన్నికల నేపథ్యంలో దేశీయ సూచీలు రోజంతా ఒడిదుడుకుల్లోనే కదలాడాయి. లాభనష్టాలు దోబూచులాడాయి. ఈ వారంలో ట్రేడింగ్‌కు తొలి రోజు అయిన ఈ రోజు (మంగళవారం) సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోయింది.అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, ఎన్నికల నేపథ్యంలో దేశీయ సూచీలు రోజంతా ఒడిదుడుకుల్లోనే కదలాడాయి. లాభనష్టాలు దోబూచులాడాయి. ఈ వారంలో ట్రేడింగ్‌కు తొలి రోజు అయిన ఈ రోజు (మంగళవారం) సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోయింది.

# మేడిగడ్డపై కేసీఆర్ మాటే నిజం..
## అన్నదాతల ఆగ్రహంతో దిగొచ్చిన ప్రభుత్వం

బరాజ్ కుంగుబాటుపై ఇన్నాళ్లూ రాద్ధాంతంరిపేర్లు, ఎత్తిపోతలు వదిలి రాజకీయంఎన్నికల్లో లబ్ధికోసం కేసీఆర్‌పై బద్నాంతీరా నీళ్లందక లక్షలాది ఎకరాల్లో పంటనష్టంరైతుల కోపాగ్నికి జడిసి మరమ్మతులకు నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ సర్కార్ 'అనుభవమైతేగాని ఏదీ తెలిసి రాదు'. ఇలానే ఇప్పుడు రైతుల కోపాగ్ని తాకితేగాని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కారుకు తత్వం బోధపడలేదు. నిన్నటిదాకా ప్రాజెక్టే నిరర్థకం, నిష్ప్రయోజనమని మాట్లాడిన నోటితోనే ఇప్పుడు మరమ్మతులు చేసి నీటిని ఎత్తిపోస్తామని సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రకటించింది. ప్రాజెక్టును బందు పెట్టడం వల్ల జరిగిన నష్టమేమిటో బోధపడడంతో దిద్దుబాటుచర్యలు చేపట్టింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పినా పెడచెవిన పెట్టి, పిల్లర్ల కుంగుబాటుపై రాద్ధాంతం చేసి.. లక్షలాది ఎకరాలను ఎండబెట్టి చివరికి రైతుల ఆగ్రహాన్ని చవిచూశాక ఇప్పుడు తప్పు తెలుసుకున్నది. ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బరాజ్‌ల మరమ్మతులకు సంసిద్ధత తెలిపింది.ఇన్నాళ్లూ తప్పుడు ప్రచారంకాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లోని 20పిల్లర్ కుంగుబాటునకు గురైన విషయం తెలిసిందే. ఆ ఒక్క సాంకేతిక లోపాన్ని సాకుగా చూపి మొత్తం ప్రాజెక్టే నిష్ప్రయోజనమనే తప్పుడు ప్రచారానికి కాంగ్రెస్ పూనుకున్నది. ఇదే ఎన్నికల ప్రచార అస్త్రంగా చేసుకొని రాజకీయ లబ్ధికోసం అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కూడా కూలిపోతాయంటూ విషం చిమ్మింది. అధికారంలోకి వచ్చాక బరాజ్‌ల మరమ్మతులు మాని, రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి, కేవలం రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేసుకున్నది. ప్రాజెక్టు పేరిట కేసీఆర్‌ను బద్నాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది. మంత్రులు, ముఖ్యమంత్రి స్వయంగా బరాజ్‌లను సందర్శించి మరీ అవి నిష్ప్రయోజనం, నిరర్థకం, వృథా అంటూ కొండెక్కి కూశారు. అసెంబ్లీ వేదికగా అబద్ధపు ప్రచారం చేశారు. నీటి ఎత్తిపోతలు ఆపేసి, అప్పటికే బరాజ్‌లలో నిల్వ ఉన్న నీటిని సైతం దిగువకు వృథాగా వదిలేశారు. దీంతో యాసంగిలో ప్రాజెక్టు పరిధిలోని లక్షలాది ఎకరాలు సాగునీరందక ఎండిపోయాయి. పదేళ్లలో ఎన్నడూ లేనంతగా భూగర్భజలాలు పడిపోయాయి. ఫలితంగా రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చింది.కేసీఆర్ చెప్పినా పెడచెవిన..మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించవచ్చని, అది పెద్ద సమస్య కాదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రాష్ట్ర ఇంజినీరింగ్ నిపుణులు సైతం మొదటినుంచీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెబుతూ వస్తున్నారు. మేడిగడ్డ బరాజ్ ఎగువన చిన్నపాటి అడ్డుకట్ట వేస్తే నీటిని లిఫ్ట్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని నొక్కి చెప్పారు. అయి నా కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుల్లో అసహనం, ఆగ్రహం పెరిగాక ఇప్పు డు ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదికను ముందుపెడుతూ బరాజ్‌లను మరమ్మత్తులు చేయించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. వచ్చే వానకాలంలో నీటిని లిఫ్ట్ చేసే అంశాలపైనా దృష్టి పెట్టినట్టు స్పష్టం చేసింది. ఇదేదో యాసంగిలోనే చేసి ఉంటే లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోకపోయేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే యూరప్ మార్కెట్లు కూడా నష్టాలతోనే ఈ రోజును ప్రారంభించాయి.ఛానల్ ఫాలో అవ్వండిగత వారం ముగింపు (74,005)తో పోల్చితే దాదాపు 150 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అనిశ్చితిలోనే కదలాడింది. మంగళవారం 73,762-74,189 శ్రేణి మధ్యనే కదలాడింది. చివరకు 52 పాయింట్ల నష్టంతో 73,953 వద్ద రోజును ముగించింది. నిఫ్టీ మాత్రం స్వల్ప లాభంతో ముగిసింది. 27 పాయింట్ల లాభంతో 22,529 వద్ద రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 151 పాయింట్లు నష్టపోయింది. మిడ్ క్యాప్ ఇండెక్స్ 199 పాయింట్లు ఆర్జించింది.బాలకృష్ణ ఇండస్ట్రీస్, వేదాంత, ఆదిత్యా బిర్లా ఫ్యాషన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ తదితర షేర్లు లాభపడ్డాయి. సిటీ యూనియన్ బ్యాంక్, ఆస్ట్రాల్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, కమిన్స్ నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 82.30 వద్ద ట్రేడ్ అవుతోంది.

# బీజేపీకి ఎన్ని లోక్‌సభ
## సీట్లు వస్తాయంటే పీకే జోస్యం




2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం విజయతీరాలకు చేర్చే అవకాశాలున్నాయని ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ అన్నారు.2019లో బీజేపీ సాధించిన 303 సీట్లకు దగ్గరగా కానీ, దానిని స్వల్పంగా అధిగమించే అవకాశాలు కానీ ఈసారి (2024) ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు."మోదీ సారథ్యంలోని బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తుందని నేను అనుకుంటున్నాను. గత ఎన్నికల్లో సాధించిన సీట్లతో సమానంగా ఈసారి సీట్లు గెలుచుకోవచ్చు. లేదంటే కొద్దిగా సీట్లు పెరగనూ వచ్చు" అని ప్రశాంత్ కిషోర్ అన్నారు. ఐదో దశలో తగ్గిన పోలింగ్ శాతం.. 2019తో పోలిస్తే తగ్గిందా, పెరిగిందా?సహజంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్ల కానీ, వారి నేతలపై కానీ కోపం ఉన్నప్పుడు ప్రత్యామ్నాయం ఉందా లేదా అనేది కూడా చూడకుండా ప్రజలు వారిని సాగనంపుతారని, అయితే ఇంతవరకూ మోదీపై విస్తృతమైఆన ప్రజాగ్రహం ఉన్నట్టు వినిపించడం లేదని పీకే చెప్పారు. "ప్రజలు నిరాశచెంది ఉండొచ్చు...తమ కలలు సాకారం కాలేదని అనుకోవచ్చు. కానీ విస్తృత ప్రజాగ్రహం ఉన్నట్టు ఎవరూ చెప్పుకోవడం లేదు" అని ఆయన వివరించారు.బీజేపీ 370 సీట్లు, ఎన్డీయే 400కు పైగా సీట్లు గెలుచుకునే అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, బీజేపీ 370 సీట్లు ఆశిస్తున్నామని చెబుతున్నా 270 సీట్లు వస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆ పార్టీ నాయకులు చెప్పలేరని అన్నారు. ఆ ప్రకారం చూసినప్పుడు వారు మెజారిటీకి అవసరమైన 272 సీట్లు సాధిస్తారా లేదా అనేది చూడాల్సి ఉంటుందన్నారు. అయితే ఎలాంటి రిస్క్ ఉండదనే తాను అనుకుంటున్నానని, ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చేలాగానే కనిపిస్తోందని అన్నారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com